క్లుప్తంగా

నేడు మంత్రి ఎన్నికల ప్రచారం

బేతంచెర్ల: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గురువారం ఉదయం ఆర్ కొత్తపల్లె, ఆర్ బుక్కాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి తెలిపారు. సాయంత్రం బేతంచెర్ల పట్టణంలోని ప్రధాన రహదారి వెంట భారీ ర్యాలీతో తోపాటు పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పాల్గొంటారన్నారు. పట్టణ ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు ఎమ్మెల్యే కాటసాని రోడ్‌షో

కోవెలకుంట్ల: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం కోవెలకుంట్ల పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బీవీ నాగార్జున రెడ్డి తెలిపారు. పట్టణంలోని పాండురంగస్వామి దేవాలయ సమీపం నుంచి రోడ్‌షో ప్రారంభమవుతుందని, గ్రామ పంచాయతీ సర్కిల్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు.

కొలిమిగుండ్ల: ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెట్నికోట, కొలిమిగుండ్ల, యర్రగుడి గ్రామాల్లో రోడ్‌షో నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. కొలిమిగుండ్లలో రోడ్‌షో, బహిరంగ సభ ఉంటుందని, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

బేతంచెర్ల: ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని సీఐ ప్రియతం రెడ్డి కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల నిబంధనలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సీఐ మాట్లాడారు. ప్రచార రథాలను వినియోగించుకోవాల్సిన పద్ధతి, ర్యాలీలు నిర్వహించే సమయంలో వ్యవహరించాల్సిన తీరు తదితర అంశాలను వివరించారు. ఏ మాత్రం నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

ఆర్థిక సాయం

అవుకు: మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాకు చెందిన రాయసం శివరామ్ (18) గుండెపోటుతో మృతి చెందాడు. అవుకు బలిజ సంఘం పెద్దలు బుధవారం మృతుని స్వగృహానికి వెళ్లి శివరామ్ మృతదేహానికి పూలమాలను వేసి నివాళులర్పించి తమవంతుగా ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో అవుకు పట్టణ మండల బలిజ సంఘం అధ్యక్షులు రామన్న, నారాయణ ఉపాధ్యక్షుడు కిట్టు, నాయకులు క్రిష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు



ఎమ్మెల్యే కాటసాని, ఓబులరెడ్డిని సన్మానిస్తున్న మండి, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

బనగానపల్లె రూరల్ : వైఎస్సార్‌సీపీకి బనగానపల్లె మండి, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. స్థానిక స్వగృహంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన కుమారుడు కాటసాని ఓబులరెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అసోసియేషన్ నాయకులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేతోపాటు ఓబులరెడ్డిని వారు సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ జీ రవికుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు గాధంశెట్టి వేనుగోపాల్, శ్రీరామవెంకట సుబ్రహ్మణ్యం, కృష్ణ, చక్రపాణి, గుండా శ్రీనివాసులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపిద్దాం



మాట్లాడుతున్న దండువీరయ్య

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య మాదిగలకు పిలుపునిచ్చారు. కొలిమిగుండ్లలో నియోజవర్గ స్థాయి ముఖ్య నాయకులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమయం తక్కువగా ఉన్నందున నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రచారం విస్తృతం చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో బీజేపీ నిర్లక్ష్యం చేస్తుందనే విషయాన్ని మాదిగలకు వివరించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసేలా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు క్రిష్ణయ్య, నాయకులు నాగ సంజీవ రాయుడు, మద్దిలేటి, పెద్దయ్య, శ్రీనివాసులు, కంబగిరిస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

డోన్ టౌన్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ జయరామ్ తనిఖీ చేశారు. మున్సిపల్ ఇంజినీర్ రసూల్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్‌బాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహ్మద్‌బాషాతో కలిసి చిగురమానుపేటలోని ప్రభుత్వ హైస్కూల్, గుత్తి రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బేతంచెర్ల రోడ్డులోని బీసీ హాస్టల్, కేవీఎస్ కాలనీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

మంత్రి బుగ్గనకు నీరాజనం

- నాలుగు గ్రామాల్లో పర్యటించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- పోటాపోటీగా తమ వీధుల్లోకి మంత్రిని ఆహ్వానించిన ప్రజలు
- పూల మాలలతో ముంచెత్తిన యువకులు
- పూలవర్షం కురిసిస్తూ, హారతులు పడుతూ స్వాగతించిన మహిళలు
- ఆకట్టుకున్న తండా మహిళల నృత్యాలు



బూరుగల రోడ్‌షోలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



సీతమ్మతండాలో నృత్యాలు చేస్తున్న మహిళలు

ప్యాపిలి: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి జనం నీరాజనం పలుకుతున్నారు. మండల పరిధిలోని బూరుగల, కౌలుపల్లి, వంకమెట్టుపల్లి, సీతమ్మతండా గ్రామాల్లో బుధవారం మంత్రి బుగ్గన నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. అడుగడుగునా పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. హారతులుపట్టి, తిలకందిద్ది స్వాగతించారు మహిళలు. యువకులు పూల మాలలతో మంత్రిని ముంచెత్తారు. బాణసంచా, డప్పుల మోతల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. తమ వీధికి రావాలంటే.. తమ వీధికీ రావాల్సిందేనని ఆయా కాలనీల ప్రజలు పోటాపోటీగా మంత్రిని ఆహ్వానించారు. ప్రచారానికి తక్కువ సమయం ఉన్నప్పటికీ మంత్రి అన్ని వీధుల్లో తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సీతమ్మతండాలో మహిళలు ఎండను సైతం లెక్కచేయకుండా మంత్రి కోసం రోడ్డుపైకి వచ్చి ఎదురు చూశారు. వైఎస్సార్‌సీపీ జెండాలు పట్టుకుని తండా మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మంత్రి రాగానే హారతి పట్టి స్వాగతం పలికారు. గజమాలలు, శాలువాలతో మంత్రిని సత్కరించారు. అనంతరం తండా ప్రజల కులదైవం సేవాలాల్, మారెమ్మ గుడిలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించడంతో పాటు తండాలను అభివృద్ధి చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందని ఈ సందర్భంగా మంత్రి బుగ్గన గుర్తు చేశారు.

మీ బిడ్డగా వచ్చాను... ఆదరించండి



ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి బుగ్గన

డోన్ రూరల్ : మీ ఆశీర్వాదంతో మంత్రిని అయ్యా... అంకితభావంతో మోడల్ నియోజకవర్గంగా డోన్‌ను తీర్చిదిద్దా.. మీ బిడ్డగా మీ ముందుకు వచ్చా... మరోమారు ఆశీర్వదించాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రజలను అభ్యర్థించారు. మండల పరిధిలోని ధర్మవరం, చిన్నమల్కాపురం గ్రామాలలో బుధవారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ.. హారతులు పడుతూ స్వాగతించారు మహిళలు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మంత్రి బుగ్గన ప్రసంగించారు. పట్టణాలతో ప్రతి గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ప్రతి గ్రామం ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లతో మెరుస్తున్నాయని, టీడీపీ నాయకులకు మాత్రం కనిపించడం లేదు. చంద్రబాబు ఉత్తుత్తి హామీలతో ప్రజలను మభ్యపెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని, మరోమారు ఓటుతో గుణపాఠం చెప్పాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజ్‌కుమార్ యాదవ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, మాజీ సింగిల్ విండో చైర్మన్ సోమేష్‌యాదవ్, పారిశ్రామికవేత్త కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, నాయకులు బద్దల నాగరాజు, మాహేశ్వరరెడ్డి, మద్దయ్య, గొళ్ళ శ్రీనివాసులు, మహేశ్వరరెడ్డి, తిమ్మారెడ్డి, బొబ్బల శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన గుమ్మకొండ వాసులతో మంత్రి బుగ్గన



మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఇందిరానగర్ టీడీపీ కార్యకర్తలు



బేతంచెర్ల ఆసర్ పేట కాలనీవాసులు

వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు

డోన్ : వైఎస్సార్‌సీపీలోకి ఇతర పార్టీల నుంచి వలసల జోరు కొనసాగుతోంది. బుధవారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో స్థానిక ఇందిరానగర్‌కు చెందిన 10 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వెంకటాపురం మాజీ సర్పంచ్ మైలా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారిలో లక్ష్మన్న, నర్సప్ప, హరి, ముఖేంద్ర, రవి, అశోక్, చారు, మధు, చాకలి మధు, శ్రీనివాసులు, జాన్సన్, రంగనాయకులు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమష్ యాదవ్, ధనుంజయశెట్టి పాల్గొన్నారు.

గుమ్మకొండ నుంచి 15 కుటుంబాలు

డోన్ మండలం గుమ్మకొండ గ్రామానికి చెందిన 15 కుటుంబాలు బుధవారం టీడీపీని వీడి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు గుమ్మకొండ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బోయ హనుమన్న ఆధ్వర్యంలో చేరిన బింగి మాదన్నగౌడ్, మాధవక్రిష్ణ, గంగాధర్, దస్తగిరి, మహేష్, లక్ష్మన్న, శివ, వెంకటేష్, యుగంధర్, ఆదాం, గజేంద్ర, సురేష్, రమేష్, గోవర్ధన్ తదితరులు మంత్రి బుగ్గన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఆసర్ పేట యువకుల చేరిక...

బేతంచెర్ల: పట్టణంలోని ఆసర్‌పేట కాలనీకి చెందిన 30 మంది ముస్లిం యువకులు వైఎస్సార్‌సీపీ నాయకుడు దస్తగిరి ఆధ్వర్యంలో బుధవారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. బేతంచెర్ల పట్టణంలోని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్వగృహంలో డీ.అక్బర్ బాషా, శాలు బాషా, హుసేన్ బాషా, మాబాషా, రసూల్ బాషా, అక్బర్, శేక్షా, మహబూబ్ బాషా, అదిల్, జావేద్‌తోపాటు మరో 20 మందికి మంత్రి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఇస్మాయిల్, సలీమ్, సంథాని బాషా పాల్గొన్నారు.

విస్తృతంగా ఎన్నికల ప్రచారం



వెంకటాపురంలో ప్రజలకు అభివాదం చేస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

డోన్ నియోజకర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారం విస్తృతంగా సాగుతోంది. మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి నాయకులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విన్నవిస్తున్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న అనిరుద్దీన్ రెడ్డి



పాతపేటలో ప్రచారం చేస్తున్న మైనార్టీ నాయకులు



ఈవీఎంపై అవగాహన కల్పిస్తున్న సప్తశైల రాజేష్



ముసలాయిచెర్వులో ప్రచారం చేస్తున్న బుగ్గన సంజీవరెడ్డి





ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ, 15వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ టమటం లక్ష్మీ

మీ కుటుంబానికి మేలు జరిగింటేనే ఓటేయండి

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

సంజామల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో మీ కుటుంబానికి మేలు జరిగింటేనే వైఎస్సార్‌సీపీ ఓటేసి మరోమారు దీవించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రజలను కోరారు. మండల కేంద్రం సంజామలతో పాటు ముక్కమల్ల, కానాల గ్రామాలలో బుధవారం వైస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల ప్రచార జోనల్ ఇన్‌చార్జ్ పోచా శీలా రెడ్డి, ఎంపీపీ పోచా రమాదేవి, వైస్సార్‌సీపీ నాయకులు శివా రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డితో కలసి వారు ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహించారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాలల్లో నిర్వహించిన రోడ్‌షోలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే కాటసాని, ఎంపీ పోచా ప్రసంగించారు. పార్టీలు, కుల మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన సీఎం జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. మండల కేంద్రాలతోపాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఓటమి భయంతోనే టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆలజడులు సృష్టిస్తూ తెగపడుతున్నారని, పార్టీ శ్రేణులు సమన్వయం పాటించాలని సూచించారు. మే 13న ఫ్యాన్ గుర్తు ఓటు వేసి ప్రజల వద్దకే పాలన ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచా వెంకట్రామిరెడ్డి, ఎస్సీ బాబు, పోచా రామిరెడ్డి, తోట రామక్రిష్ణా రెడ్డి, పద్మావతమ్మ, శివారెడ్డి, ప్రతాప్ రెడ్డి, అన్నెం శివరామ రెడ్డి, ముచ్చలపూరి దొర, గూడాల చంద్ర శేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,శనివారపు వెంకట సుబ్బారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

బనగానపల్లె : కోవెలకుంట్ల పట్టణానికి చెందిన 20 టీడీపీ కుటుంబాలు బుధవారం ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. స్థానిక స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో తాళ్లవెంకటేశ్వర్లు, రాములక్క, ప్రవీణ్, మద్దిలేటి, భాస్కర్, ఖాజావలి, మాబుసా, హరీఫ్, పుష్పవతి, సుకన్య, రమణమ్మ, నాగమ్మ, రేణుక, నూర్జహాన్, నాగకళ్యాణి, నాగమోహన్, వినయ్‌కుమార్ తదితర 20 కుటుంబాల సభ్యులకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణ రెడ్డి, ఏపీఎస్టీఓ మాజీ ఉపాధ్యక్షులు గువ్వల రామకృష్ణారెడ్డి, చిక్కెపల్లి ప్రసాదరెడ్డి, మండల వైఎస్సార్ ప్రధాన కార్యదర్శి సప్తగిరి నాగేశ్వరరెడ్డి, జీసీఆర్ సుధీర్ కుమార్‌రెడ్డి, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్ : మండలంలోని మాదసుపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు శివయ్య బుధవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు బెడదల చంద్రశేఖర్ రెడ్డి, బెడదల రామచంద్రా రెడ్డి, గడ్డం వెంకట్రామిరెడ్డి, బెడదల శివశంకర్‌రెడ్డి,గడ్డం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్ : మండలంలోని పాతపాడు గ్రామానికి చెందిన పది టీడీపీ కుటుంబాలు బుధవారం ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. స్థానిక ఎమ్మెల్యే కాటసాని స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో చాకలి సుబ్బరాయుడు, చాకలి నాగార్జున, చాకలి వెంకటయ్య, చాకలి జయమద్దిలేటి, చాకలి రమణ, చాకలి మద్దిలేటి, చాకలి మధు, మర్రికుంట మహేష్, మధు కుమార్ తదితరులకు ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు బెడదల చంద్రశేఖర్‌రెడ్డి, బెడదల రామచంద్రారెడ్డి, గడ్డం వెంకటరామిరెడ్డి, బెడదల శివశంకర్‌రెడ్డి, గడ్డం వెంకటేశ్వరరెడ్డి, బెడదల నారాయణరెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరినవారితో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



ఎమ్మెల్యే కాటసానిని సన్మానిస్తున్న నాయకులు



వైఎస్సార్‌సీపీలో చేరిన పాతపాడు గ్రామస్తులతో ఎమ్మెల్యే కాటసాని

జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం



రోడ్డు షోలో మాట్లాడుతున్న కాటసాని జయమ్మ



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మేధాశ్రీరెడ్డి



ఇంటింటి ప్రచారంలో దిల్క్‌బాషా

బనగానపల్లె నియోజకర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో కార్యకర్తలతో కలిసి నాయకులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రభుత్వం కల్పించిన మౌలిక వసతులను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని విన్నవిస్తున్నారు.



కానాలలో ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు.



కొలిమిగుండ్లలో ప్రచారం చేస్తున్న కాటసాని ప్రసాదరెడ్డి



అంకిరెడ్డిపల్లెలో వృద్ధురాలిని ఓటు అడుగుతున్న కేపీ రామ్మోహన్‌రెడ్డి



దేవనగర్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గుండం శేషిరెడ్డి



పెట్నికోటలో ప్రచారం నిర్వహిస్తున్న ఎర్రబోతుల సరస్వతి, కాటసాని సులోచన



అవుకులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అవుకు బలిజ సేవా సంఘం నాయకులు



కోవెలకుంట్లలో ఇంటంటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ లాయర్‌బాబు

ఉక్కపోతకు ఉపశమనం

కోవెలకుంట్ల/కొలిమిగుండ్ల: ఎండ తీవ్రతతో అల్లాడిపోతున్న ప్రజానీకంపై వరణుడు కరుణ చూపాడు. కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో రెండు రోజుల నుంచి వాతావరణం చల్లబడింది. మంగళవారం రాత్రి సబ్ డివిజన్‌లోని ఆయా మండలాల్లో ఉరుములు, మెరుపులు, భారీ గాలులతో మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. కొలిమిగుండ్ల మండలంలో 29.6 మి.మీ, ఉయ్యాలవాడ మండలంలో 29 మి.మీ, దొర్నిపాడు మండలంలో 26.8 మి.మీ, సంజామల మండలంలో 18మి.మీ, కోవెలకుంట్ల మండలంలో 10.8 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఆయా మండలాల వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. రెండు నెలల నుంచి రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలతో ప్రజలను వెంటాడాయి. వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు ఊరట చెందుతున్నారు. కొలిమిగుండ్ల మండలంలో వరుణుడు బీభత్సం సృష్టించాడు. కల్వటాల, నందిపాడు, తిమ్మనాయిపేట, కోర్నపల్లె, కొలిమిగుండ్ల తదితర గ్రామాల్లో 30 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పంట పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు కింద పడ్డాయి. పలు గ్రామాల్లో చెట్లు విరిగిపడ్డాయి.